II

Total No. of Questions – 32
Total No. of Printed Pages - 7

Regd. No.

## Part – III
## COMMERCE, Paper – II
## (Telugu Version)

Time : 3 Hours] [Max. Marks : 100

### PART-I (Marks-50)
### SECTION – A

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు 40 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము. 2 × 10 = 20

1. బ్యాంకును నిర్వచించి, వాటి విధులను వివరించండి.

2. SEBI లక్ష్యాలు మరియు విధులు వివరించండి.

3. వినియోగదారుల రక్షణ చట్టం 1986 క్రింద వినియోగదారుని సమస్యల పరిష్కారానికి యంత్రాంగంను వివరించండి.

### SECTION – B

సూచన : ఏవైనా నాలుగు ప్రశ్నలకు 20 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయండి. 4 × 5 = 20

4. ఎంట్రప్రిన్యూర్ యొక్క ఏవేని ఐదు లక్షణాలను వివరించండి.

5. SEZ అనగా నేమి ? వాటి ధ్యేయాలను తెలపుము.

6. ఎంట్రప్రెన్యూర్ రకాలను వివరించండి.

7. విదేశీ వర్తకం అనగా నేమి ? వివిధ రకాల విదేశీ వర్తకాలను తెలుపుము.

8. ఈ బాంకింగ్ ప్రయోజనాలను వ్రాయండి.

9. ద్రవ్య మార్కెట్ యొక్క భాగాలను వివరించండి.

## SECTION – C

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు 5 పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము. 5 × 2 = 10

10. ఎంట్రప్రెన్యూర్‌ని ఒక నిర్వచనం వ్రాయండి.

11. ఎంట్రప్రెన్యూర్ ఒక విధిని వివరించండి.

12. మారు వర్తకం (ఎంట్రిపో వర్తకం)

13. ఎ.టి.ఎమ్.

14. భీమా నిర్వచనము

15. ట్రెజరీ బిల్

16. సెన్సెక్స్

17. రాష్ట్ర కమీషన్

PART-II (Marks-50)

## SECTION – D

సూచన : ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయుము. 1 × 20 = 20

18. 3:2 నిష్పత్తిలో లాభ, నష్టాలను పంచుకొనే దినేష్, రమేష్‌లు ఒక సంస్థలో భాగస్తులు. వారు లాభాలలో 1/5 వంతు వాటా ఇచ్చి వానుని భాగస్తునిగా చేర్చుకొనుటకు నిర్ణయించారు. మార్చి 31, 2015 నాడు వారి ఆస్తి, అప్పుల పట్టి క్రింద విధంగా ఉంది.

| అప్పులు | | మొత్తం (రూ.) | ఆస్తులు | మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | | 1,50,000 | బ్యాంకులో నగదు | 40,000 |
| సాధారణ రిజర్వు | | 80,000 | వసూలు బిల్లులు | 50,000 |
| బ్యాంకు O.D. | | 70,000 | ఋణగ్రస్తులు | 60,000 |
| భాగస్తుల మూలధనాలు : | | | సరుకు | 1,20,000 |
| దినేష్ | 1,00,000 | | స్థిరాస్తులు | 2,80,000 |
| రమేష్ | 1,50,000 | 2,50,000 | | |
| | | **5,50,000** | | **5,50,000** |

ఇతర నిర్ణయాలు :

(1) స్థిరాస్తుల విలువ రూ. 3,31,000 లుగా నిర్ణయించారు.

(2) సంశయాత్మక బాకీల కొరకు ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు.

(3) సరుకును రూ. 1,12,000 తగ్గించారు.

(4) వాసు మూలధనం క్రింద రూ. 75,000 లు మరియు గుడ్‌విల్ క్రింద రూ. 15,000 నగదు తేవలెను.

భాగస్తుని ప్రవేశము తరువాత అవసరమైన ఖాతాలను మరియు సరిచేసిన ఆస్తి, అప్పుల పట్టీ తయారు చేయండి.

## SECTION – E

సూచన : ఈ క్రింది వానిలో ఏదైన ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి. 1 × 10 = 10

19. కన్‌సైన్‌మెంట్ అంటే ఏమిటి ? అమ్మకాలకు, కన్‌సైన్‌మెంట్‌కు తేడా ఏమిటి ?

20. విశాఖ టౌన్ క్లబ్ వారి వసూళ్ళు – చెల్లింపుల ఖాతా ఆధారంగా వారి ఆదాయ వ్యయాల ఖాతాను 31-3-2013 నాటితో అంతమయ్యే సంవత్సరానికి తయారు చేయండి.

Dr. వసూళ్ళు – చెల్లింపుల ఖాతా Cr.

| వసూళ్ళు | మొత్తం (రూ.) | చెల్లింపులు | మొత్తం (రూ.) |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ (1-4-2012) | 11,500 | By జీతాలు | 8,000 |
| To చందాలు | 6,500 | By అద్దె | 1,500 |
| To వడ్డీ | 500 | By స్టేషనరీ | 500 |
| To ఫర్నిచర్ అమ్మకం | 800 | By ప్రభుత్వ బాండ్లు | 6,000 |
| To ప్రవేశ రుసుం | 4,000 | By తెచ్చిన నిల్వ (31-3-2013) | 7,300 |
| | **23,300** | | **23,300** |

సర్దుబాట్లు :

(1) చందాల మొత్తంలో రూ. 500 గత సంవత్సారనికి చెందినవి.

(2) చెల్లించిన అద్దె మొత్తంలో రూ. 300 గత సంవత్సరానికి సంబంధించినవి.

(3) అమ్మిన ఫర్నీచర్ విలువ రూ. 1,000.

## SECTION – F

సూచన : ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. **2 × 5 = 10**

21. వాటాలలో రకాలను వివరించండి.

22. జనవరి 1, 2013 తేదీన శంకర్ రూ. 20,000 విలువగల సరుకులను భాస్కర్‌కు అరువుపై అమ్మి, ఆ మొత్తానికి 3 నెలల గడువుగల ఒక బిల్లును రాసినాడు. ఆ బిల్లును భాస్కర్ అంగీకరించి శంకర్‌కు తిరిగి పంపాడు. అదే రోజున ఆ బిల్లును శంకర్ తన బ్యాంకులో 10% నకు డిస్కౌంట్ చేసుకొన్నాడు. గడువు తేదీన బిల్లు ఆదరణ పొందింది. శంకర్ పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాయండి.

23. సంజయ్ 1 అక్టోబర్ 2011 న రూ. 90,000 ల యంత్రాలను కొనుగోలు చేసి రూ. 10,000 లు స్థాపన ఖర్చుల నిమిత్తం వెచ్చించారు. స్థిర వాయిదాల పద్ధతిపై 10% తరుగుదల ఏర్పాటు చేయాలి.

ప్రతి సంవత్సరం డిసెంబరు 31 తో వ్యాపార ఖాతాలు ముగుస్తాయని భావిస్తూ మొదటి మూడు సంవత్సరాలకు యంత్రాల ఖాతాను తయారు చేయండి.

24. ఈ క్రింది వివరాల ఆధారంగా లాభం లేదా నష్టాన్ని లెక్కించండి.

| | రూ. |
|---|---|
| సంవత్సర ప్రారంభ మూలధనం | 50,000 |
| సంవత్సరంలో సొంత వాడకాలు | 6,500 |
| అదనపు మూలధనం | 7,500 |
| సంవత్సరాంతపు మూలధనం | 60,000 |

## SECTION – G

సూచన : ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. $5 \times 2 = 10$

25. ద్రవీకరణ ఖర్చులు అనగా నేమి ?

26. తరుగుదలకు గల రెండు కారణాలు వ్రాయుము.

27. అకౌంట్ సేల్స్ అంటే ఏమిటి ?

28. వారసత్వాలు అంటే ఏమిటి ?

29. ఒంటి పద్దు విధానానికి గల రెండు లోపాలను వ్రాయండి.

30. అధీకృత మూలధనం అనగా నేమి ?

31. ఒంటి పద్దు విధానాన్ని నిర్వచించుము.

32. రామ్, శ్యామ్ సమాన భాగస్థులు. వారు కృష్ణను 1/5 వంతు వాటాను ఇచ్చి భాగస్తునిగా సంస్థలో చేర్చుకొన్నారు. కొత్త లాభ, నష్టాల నిష్పత్తిని కనుక్కోండి.

---